# సీఎం కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామ రక్ష!

**• అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలి • బీఆర్ఎస్ సనత్‌నగర్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**



సిఖ్‌వాడలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు బొట్టుపెట్టి స్వాగతం పలుకుతున్న మహిళ



బీఆర్ఎస్‌లో చేరిన వారితో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్, నవంబర్ 15 : తెలంగాణలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆటంకం కలుగకుండా బీఆర్ఎస్ సర్కార్ మూడో సారి అధికారంలోకి రావాలని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆకాంక్షించారు. సీఎం కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీ రామరక్ష అని పేర్కొన్నారు. బుధవారం అమీర్‌పేట్ డివిజన్ హరిజన్ బస్తీ, హనుమాన్ దేవాలయ పరిసర ప్రాంతాలు, సిఖ్‌వాడ, కుమ్మరి బస్తీలో మంత్రి తలసాని మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారితో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. తమ కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టేందుకు వస్తున్న కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత గత దశాబ్ద కాలంలో చోటు సుకున్న ప్రగతిని ఒక్కసారి పరిశీలిస్తే విపక్షాలకు స్థానం లేకుండా పోయిందనే విషయం తెలుస్తుందని చెప్పారు. ముందుగా అమీర్‌పేట్ హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించిన మంత్రికి ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు పలికారు.



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న తలసాని



అండగా ఉంటానంటున్న మంత్రి తలసాని



బేగంపేట్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ టీ. మహేశ్వరి



మంత్రి తలసానికి స్వాగతం పలికిన బన్సీలాల్‌పేట్ వాసులు

### ఏకగ్రీవంగా మంత్రికే మద్దతు...

గత దశాబ్ద కాలంలో తమ ప్రాంతంలో మౌలిక వసతుల కల్పనకు మంత్రి తలసాని చేసిన కృషిని అమీర్‌పేట్ ప్రజలు గుర్తు పెట్టుకున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అమీర్‌పేటకు వచ్చిన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు మహిళలు మంగళ హారతులతో ఘనస్వాగతాలు పలికారు. సిఖ్‌వాడలో మంత్రికి స్థానికులు తమ ఇండ్లపై నుంచి పూలు చల్లి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అంతకుముందు మంత్రి షహీద్ భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. కుమ్మరిబస్తీలో కులవృత్తులు చేసుకుంటున్న వారిని కలిసి మాట్లాడారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా? అంటూ వాకబు చేశారు. ప్రచారంలో తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు బస్తీ వాసులు సంపూర్ణ మద్దతు తెలిపారు.

### బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు ప్రజలెవరూ నమ్మడం లేదు.. : మంత్రి

బేగంపేట్ : బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు ప్రజలెవరూ నమ్మడం లేదని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద అమీర్‌పేట్ డివిజన్ బాపునగర్‌కు చెందిన యాదీలాల్, కరణ్ సింగ్, రతన్‌కుమార్ ఆధ్వర్యంలో 15 మంది మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. 40 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదని, నేడు ఎన్నికల రావడంతో ఆచరణ సాధ్యం కానీ హామీలతో ప్రజల వద్దకు వస్తున్నారని విమర్శించారు. మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేసే బీజేపీ కూడా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగించేందుకు బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బాపునగర్ నాయకులు హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

కాగా బీఆర్ఎస్ అభ్యర్థి తలసానికి మద్దతుగా తామంతా ఏకపక్షంగా చేసిన తీర్మానానికి కట్టుబడి ఉన్నామని సిఖ్ ఓటర్లు పేర్కొన్నారు. బుధవారం మంత్రి సిఖ్‌వాడ పరిసరాల్లో పర్యటించిన సందర్భంగా బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా తాము పని చేస్తున్నామని వివరించారు.

### బేగంపేట్ డివిజన్‌లో..


బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బేగంపేట్ కార్పొరేటర్ టి మహేశ్వరి బుధవారం డివిజన్‌లో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లకు వివరించారు. బేగంపేట్ డివిజన్‌లోని మయూరి మార్గ్, అల్లంతోటబావిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మద్దతుగా బస్తీల్లో ప్రచారం చేశారు.

రాంగోపాల్‌పేట్ డివిజన్ జనరల్ బజార్‌లోని స్వర్ణకారులు బుధవారం తలసానికే ఓటు వేయాలని వ్యాపారుల వద్ద ప్రచారం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే వ్యాపారాలు ఎలాంటి ఇబ్బందులు లేకుంగా సాఫీగా సాగుతాయని, రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని ప్రచారం చేశారు. బీఆర్ఎస్ నాయకులు చందుచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో...

బన్సీలాల్‌పేట్: సీఎం కేసీఆర్ ప్రకటించినట్టు రేషన్ కార్డులున్న పేద కుటుంబాలకు ఇకపై సన్నబియ్యం ఇవ్వనున్నామని, ప్రజలు మరోసారి కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ ఇన్‌చార్జ్జి జీ.పవన్‌కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం భోలక్‌పూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు తలసాని మహేశ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, మహేశ్, డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్‌రాజు, ఎం.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తలసాని హ్యాట్రిక్ విజయం సాధిస్తారని బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు అన్నారు. బోయిగూడలో బుధవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, నాయకులు హేమ్‌రాజ్, నాగలక్ష్మి, అనిత, సునీత, లక్ష్మి, శోభరాణి, యశోద, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.



బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న పవన్‌కుమార్‌గౌడ్, తదితరులు



రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## విద్యార్థులకు ప్లాస్టిక్‌పై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

అమీర్‌పేట్, నవంబర్ 15 : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై ఎల్‌బీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ విద్యా విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంతో తలెత్తే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ప్లాస్టిక్‌తో తయారు చేసే ఇయర్ బడ్స్, ప్లేట్లు, గ్లాసులు, ట్రేలు, కేక్ కటింగ్ చాకులు వంటి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను వాడవద్దని, వెదురుతో చేసిన ఉత్పత్తులను వాడాలని వాటిని ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కె.సత్తయ్య, హెచ్‌ఎం జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య

ఖైరతాబాద్, నవంబర్ 15 : పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం వరకట్న వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా నందివాడకు చెందిన బూరబోయిన మోహన్‌రావు, సుబ్బలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమార్తెలు. ప్రస్తుతం వారు పంజాగుట్టలో నివాసం ఉంటున్నారు. పెద్ద కుమార్తెను ఏపీ రాష్ట్రం కృష్ణా జిల్లా కొమ్మలపూడికి చెందిన బి. జగదీశ్‌కు ఇచ్చి మూడేండ్ల క్రితం వివాహం జరిపించారు. కట్నం కింద అర ఎకరం భూమి, రూ. 3 లక్షల నగదు, 16 తులాల బంగారం, 192 గజాల స్థలం ఇచ్చారు. ఆ దంపతులకు కుమార్తె జన్మించింది. తాజాగా ఆ స్థలాలను తన పేరిట రిజిస్ట్రేషన్ చేయాలంటూ భర్త జగదీశ్, అత్తమామలు ఆమెను వేధింపులకు గురిచేశారు. అంతేకాకుండా ఆడపిల్లకు జన్మనిచ్చిందని పుట్టింటికి పంపడంతో భరించలేని ఆమె హైదరాబాద్‌లోని పుట్టింట్లో కుటుంబ సభ్యులు టెర్రస్‌పై ఉండగా, ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తన కుమార్తె మృతికి ఆమె భర్త, అత్తమామలే కారణమని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### నేటి నుంచి అయ్యప్ప స్వామి ఆలయంలో

## నిత్యాన్నదానం

ఎర్రగడ్డ, నవంబర్ 15: బోరబండ డివిజన్, సైట్-2 కాలనీలోని హరిహర పుత్ర అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప భక్తులకు గురువారం నుంచి నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన కమిటీ సమావేశంలో అధ్యక్షుడు జి.లక్ష్మణ్‌గౌడ్ మాట్లాడుతూ.. డిసెంబర్ 31 వరకు అంటే 45 రోజుల పాటు అన్నదానం రోజూ మధ్యా హ్నం 12 గంటలకు ఉంటుందన్నారు. అయ్యప్ప మాలధారణ వేసుకున్న స్వాములు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. సమావేశంలో కమిటీ ప్రతినిధులు బాలకృష్ణ, కాశీరావు, విజయ్, సత్యనారాయణ, తివారి, నాగరాజు, సోమేశ్, గోవింద్, శ్రీను, మధు, కృష్ణారెడ్డి, ఆలయ అర్చకులు గోపాలకృష్ణ, ప్రవీణ్ పాల్గొన్నారు.

## అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి..

జూబ్లీహిల్స్,నవంబర్15 : అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జూబ్లీహిల్స్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సేవా ఎస్లావత్ పేర్కొన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల అధికారులతో కలిసి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ పోలింగ్ స్లిప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ఇప్పటికే ప్రతి ఇంటి గోడలు, తలుపుల మీద ఓటు హక్కు ప్రాధాన్యతపై స్లిప్‌లు అంటించామని తెలిపారు. అంతేకాక ప్రతి ఓటరును గుర్తించి ఓటు హక్కు వినియోగించుకోవాలని కరపత్రాలతో ప్రచారం చేశామన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని 329 పోలింగ్ బూత్ ల పరిధిలో ప్రతి ఓటరును కలిసి పోలింగ్ స్లిప్‌లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సీనియర్ సిటిజన్స్, పీడబ్ల్యూడీ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్‌లు పంపిణీ చేశామన్నారు. వృద్ధు లు, దివ్యాంగులలో ఆసక్తి ఉన్న వారిని పోలింగ్ బూత్‌లకు తరలించేందుకు ప్రత్యేక వాహనాలు, సహాయకులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వందశాతం ఓటింగ్ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్వోలు ఏసీపీ రాణి, ఏఎంసీలు కమల్, బాలరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.